గరిడేపల్లి : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మద్దిరాల : పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

హామీలు అమలు చేసే వరకు ఉద్యమిస్తాం : బీఆర్ఎస్

గరిడేపల్లి, సెప్టెంబర్ 19 : షరతులేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో చలో ప్రజా భవన్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, షేక్ రాజ్ మహ్మద్, ఎండీ అలీ, పిట్ట నర్సయ్య, పెండెం వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిగూడెం : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గార్ల పాటి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం శ్రీను, దాసరి శ్రీను, బోనగిరి ఉపేందర్, పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీరస్వామి, ఈదయ్య, శ్రీను, ఎలగొండ నాగేశ్వర్‌రావు, కోటిరెడ్డి, గురుస్వామి, గంగ రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : సీతయ్య

తుంగతుర్తి : పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులను గురువారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మద్దతుగా ఉద్యమాలు చేయకుండా ముందుస్తుగా అరెస్టు చేసి ప్రజా స్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో గుండగాని రాములుగౌడ్, మాజీ సర్పంచ్ లకావత్ యాకునాయక్, తునికి సాయిలు, గోపగాని శ్రీను, మల్లేశ్, ఉప్పుల నాగమల్లు, వెంకన్న, దశరథ ఉన్నారు.

నడిగూడెం : పోలీసుస్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో భాస్కర్‌రెడ్డి, షేక్ అలీ, అబ్దుల్ నబీ, కొండారెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్, బ్రహ్మారెడ్డి, పరశురాం, సుందరయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సైదులు, నాగుల్ మీరాను అరెస్టు చేశారు.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు ఉప్పు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సైదులు, రమణారెడ్డి, గన్నా రెడ్డి, నాగేందర్, మధును అరెస్టు చేశారు.

సూర్యాపేటలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

తిరుమలగిరి : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గరిడేపల్లి : అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 19 : ఈ నెల 30 నాటికి జిల్లాలో వంద శాతం సీఎంఆర్ పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లయ్, డీఆర్‌డీఓ, సహకార శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం పెట్టుకున్నామని ఇందుకు 206 సెంటర్లను ప్రారంభించాలన్నారు. కావాల్సిన గన్నీ బ్యాగ్‌లు, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, క్లస్టర్ వారీగా వివరాలు ఇవ్వాలని సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎస్ఓ రాజేశ్వర్, డీఆర్‌డీఓ అప్పారావు, డీసీఓ పద్మ, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగలక్ష్మి, రాజశేఖర్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్త్యాల కాల్వ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : కలెక్టర్

హుజూర్‌నగర్‌రూరల్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కాల్వ గండి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని బూరుగడ్డ చెరువు గండి పడిన ప్రదేశాన్ని, కర క్కాయలగూడెంలోని ఎంబీ కాల్వ గండి పూర్తయిన పనులను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు.

గరిడేపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గరిడేపల్లి : మండలంలో గురువారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని తాసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించారు. జీపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి పన్ను వసూళ్ల వివరాలు సరిగా లేకపోవడంపై సీరియస్ అయ్యారు. వసూలు చేసిన పన్ను జమ చేయకపోవడమే కాకుండా ప్రత్యేకాధికారి అనుమతి లేకుండా ఖర్చు చేశారని మండిపడ్డారు. వాటికి సంబంధించిన బిల్లులు లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేకాధికారి సరోజ, ఎంపీఓ షేక్ మౌలాన, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, సురేశ్‌కు షోకాజు నోటీసులు జారీ చేసి విచారణ జరిపించాలని డీపీఓను ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ జాబితాలో అభ్యంతరాలుంటే ఈనెల 26వ తేదీ వరకు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆ తరువాత గరిడేపల్లి -1వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో పాల్గొని పిల్లలకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ నారాయణరెడ్డి, తాసీల్దార్ బండ కవిత, సీడీపీఓ వెంకటలక్ష్మి, డాక్టర్ నరేశ్, ఎంఈఓ ఛత్రూనాయక్, సూపర్‌వైజర్ రేవతి, కేవీకే శాస్త్రవేత్తలు సునందిని, రాజేశ్ పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల పరిశీలన

పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 19 : మున్సిపాలిటీ పరిధిలో శిథిలావస్థకు చేరిన ఇండ్ల సర్వేను రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు మట్టయ్య, సంపత్, రమేశ్, శివ పాల్గొన్నారు.

ఆనారోగ్యంతో విద్యార్థిని మృతి

- చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరం, ఒంటరైన సోదరుడు

మహేశ్వరి (ఫైల్)

మునగాల, సెప్టెంబర్ 19 : మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గురువారం నిరుపేద విద్యార్థిని మహేశ్వరి (16) అనారోగ్యంతో మృతి చెందింది. చిన్నతనంలోనే ఆమె తల్లిదండ్రులను కోల్పోయి తమ్ముడు సాయి భార్గవ్‌తో కలిసి గణపవరంలో నాయనమ్మ దగ్గర ఉంటున్నది. నాలుగు రోజుల క్రితం జ్వరంతో తీవ్ర ఆనారోగ్యానికి గురైన మహేశ్వరిని తొలుత స్థానిక ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. తరువాత సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందింది. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదువుతున్నది. తల్లిదండ్రులు, సోదరిని కోల్పోయి సాయిభార్గవ్ ఒంటరిగా మిగిలిపోయాడు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, బూర సైదులుగౌడ్, కరివిరాల, మునగాల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మృతదేహాన్ని సందర్శించి అంత్యక్రియల కోసం ఆర్థికసాయం అందించారు. చిన్నారి సాయిభార్గవ్ భవిష్యత్ కోసం దాతలు ముందుకు రావాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ తెలిపారు. దాతలు 96037 13065 నంబర్‌కు ఫోన్ పే ద్వారా ఆర్థికసాయం అందించాలని కోరారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : రామకృష్ణ

నేలమర్రిలో మాట్లాడుతున్న నోడల్ అధికారి రామకృష్ణ

మునగాల, సెప్టెంబర్ 19 : క్షయ వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మండల నోడల్ అధికారి లింగం రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని రేపాల పీహెచ్‌సీ పరిధి నేలమర్రిలో గురువారం నిర్వహించిన క్షయ వ్యాధి నివారణ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియం, ట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియ ద్వారా సంక్రమించి ఉపిరి తిత్తులపై తీవ్ర ప్రభావితం చూపుతుందన్నారు. ఇది అంటు వ్యాధి అని, మెరుగైన చికిత్స ద్వారా వ్యాధిని నివారించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.శీరిష, స్వాతి, లింగయ్య, లలిత, మేరమ్మ, అరుణ, అలివేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

21న చలో హైదరాబాద్ : సీపీఐ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 19 : ఈ నెల 21న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలకు జిల్లా ముఖ్య నాయకులు అధిక సంక్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : నర్సింహారావు

అర్వపల్లి, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో నిర్వహించిన పోషణ్ మహోత్సవంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన వెంట కృష్ణయ్య, సీడీపీఓ శ్రీజ, సూపర్‌వైజర్ అనిత, టీచర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిధిలోని తాటిపాముల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగమ్మ, టీచర్లు భూషణమ్మ, సునీత, పుష్పలత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మార్కెట్‌లో పెసర రాశులు

సూర్యాపేట మార్కెట్‌కు పెసర్ల రాక

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు గురువారం రైతులు పెద్ద మొత్తంలో పెసర పంటను తీసుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా 202 మంది రైతులు 654క్వింటాళ్ల పెసర్లను తీసుకురాగా క్వింటా ధర రూ. 9959 నుంచి 3069 వరకు పలికిందని సెక్రటరీ సంతోశ్‌కుమార్ తెలిపారు.

కాలుష్యంపై రైస్ మిల్లర్లతో గ్రామస్తుల సమావేశం

అనంతగిరి, సెప్టెంబర్ 19 : మండల పరిధిలో బొజ్జగూడెం తండాలో మిల్లుల వల్ల పర్యావరణ కాలుష్యం జరుగుతుందని గ్రామస్తులు, రైస్ మిల్లుల యాజమానులతో ఎంపీడీఓ సుష్మ గురువారం సమావేశమయ్యారు. మిల్లుల ద్వారా వచ్చే దుమ్ము, వ్యర్థాల వల్ల ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సమావేశంలో తెలిపారు. స్పందించిన రైస్ మిల్లర్లు వృథా నీరు వెళ్లడానికి కాల్వను తీస్తామని, గ్రామంలో నీటి సరఫరాకు కొత్త బోరు వేయించి పైపులైన్ వేస్తామని, దుమ్ము రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకుంటామని వివరించారు. సమావేశంలో గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి కొండ ఉపేందర్ పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఉద్యోగి సెరెండర్

సూర్యాపేట, సెప్టెంబర్ 19 : జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న హెచ్ఆర్, అకౌంటెంట్ కె.ప్రవీణ్‌కుమార్‌ను సీఆర్డీకి సెరెండర్ చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈయనపై ఇటీవల పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన కలెక్టర్ ఎస్ఆర్‌డీఎస్ మార్గదర్శకాలు, క్రమశిక్షణ నియమాల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇతనికి మేజర్ పెనాల్టీ వేయాలని కోరారు.

కాంగ్రెస్ వచ్చింది.. కరెంటు పోయింది

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

లింగమల్లయ్యను పరామర్శిస్తున్న గాదరి కిశోర్ కుమార్

నూతనకల్, సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ వచ్చాక కరెంటు సమస్యలు ఎక్కువయ్యాయని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు పులుసు లింగ మల్లయ్యకు ఇటీవల విద్యుత్ షాక్ తగిలి గురై తీవ్ర గాయాలు కాగా గురువారం మాజీ ఎమ్మెల్యే పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రంలో ఒక్క క్షణం కూడా కరెంట్ పోవడం లేదని ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం.. అసలు కరెంటు ఉంటున్న గంటలు చెప్పాలని ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశాల్లో కరెంటు పోతే.. దీనికి తొండలు, బల్లులు కారణమని చెప్పిన కాంగ్రెస్ నేతల మాటలు విని ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మండి పడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, మాజీ జడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు చూడి లింగారెడ్డి, కోచ్చెర్ల బాబు, నాయకులు గాడ్పుల లింగరాజు, బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేశ్, బత్తుల విజయ్, ఉప్పుల వీరుయాదవ్, మొగుళ్ల వెంకన్న, వీర మల్ల యదగిరి ఉన్నారు.

మేళ్ల చెర్వు-కోదాడకు రాకపోకలు పునఃప్రారంభం

కూలిన బ్రిడ్జి పక్కన ఏర్పాటు చేసిన మట్టిరోడ్డు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 19 : ఇటీవల వరదలకు మండల పరిధిలోని కందిబండ శివారులో వంతెన కూలి 15 రోజులుగా మేళ్లచెర్వు- కోదాడ రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కోదాడకు వెళ్లే వారు హుజూర్‌నగర్ మీదుగా ప్రయాణించారు. కూలిన బ్రిడ్జి పక్కన తాత్కాలిక మట్టిరోడ్డును ఏర్పాటు చేయడంతో మండల కేంద్రం నుంచి కోదాడకు రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి.

విద్యార్థి ఆలోచన విధానం మారాలి : మీరా

నడిగూడెం, సెప్టెంబర్ 19 : ప్రతి ఒక్క విద్యార్థి ఆలోచన విధానం మారాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగ పరిరక్షణ అధికారి షేక్ మీరా అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) కళాశాలలో 'విద్యార్థి దశలో ఆలోచన విధానం -విద్యార్థి పాత్ర'పై బాలల రక్షభవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగ అధికారి శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్ సీహెచ్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మఠంపల్లి వాసికి ఓయూ డాక్టరేట్

మేఘా స్రవంతి

మఠంపల్లి, సెప్టెంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన మేఘా స్రవంతి ఉస్మానియ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్రవంతి 1-5వ తరగతి వరకు మఠంపల్లి ప్రభుత్వ పాఠశాలలో, 6 నుంచి ఇంటర్ వరకు మండల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో, హుజూర్‌నగర్‌లోని చైతన్య భారతి డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేట్ పొందారు. హైదరాబాద్‌లోని ఓమెగా కళాశాలలో ఎంసీఏ, నిజాం కళాశాలలో ఎంఏ తెలుగు చదివి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ 5వ స్థానంలో మెరిట్ సాధించారు. 2017లో అడిషన్ పొంది తెలంగాణ సాహిత్యం వినూత్న అంశంపై తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య కమలాకర్ శర్మ పర్యవేక్షణలో పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ముసుగులు ధరించి.. కత్తులతో బెదిరించి

- వెల్లటూరులో దొంగల బీభత్సం.. బంగారం, నగదు అపహరణ

ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 19 : మండలంలోని వెల్లటూరులో గురువారం తెల్లవారుజామున దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. ఐదుగురు వ్యక్తులు ముసుగులతో వచ్చి, కత్తులతో బెదిరించి రూ.2.10 లక్షల విలువైన బంగారం, వెండి, నగదును దోచుకెళ్లారు. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్లటూరులో నివాసం ఉంటున్న ఇటుక బట్టీల నిర్వాహకుడు తమ్మిశెట్టి వెంకయ్య ఇంట్లోకి గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఐదుగురు వ్యక్తులు ప్రవేశించారు. ముసుగులు ధరించిన వారు కత్తులతో బెదిరించి బీరువాలోని రూ. 50 వేల నగదు, సుమారు ఐదున్నర తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలను దొంగిలించి పారిపోయారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజితారెడ్డి ఉన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతం : ఎస్పీ

బొడ్రాయిబజార్ : జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రోత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రజలు, భక్తులు, ఉత్సవ కమిటీలు, అధికారులు, పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి ఫర్హీన్ కౌసర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి ఫర్హీన్ కౌసర్

తుంగతుర్తి, సెప్టెంబర్ 19 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి ఫర్హీన్ కౌసర్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీపీ శ్రీలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శోభారాణి, ఎస్ఐ ఏడుకొండలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాల్వలోకి ముసలి వచ్చిందని రైతుల ఫిర్యాదు

- అధికారుల పరిశీలన

పోలేనిగూడెం వంతెన వద్ద పరిశీలిస్తున్న తాసీల్దార్లు

చిలుకూరు, సెప్టెంబర్ 19 : నాగార్జునసాగర్ ప్రధాన కాల్వ నుంచి ఎస్కేప్ ద్వారా బేతవోలు వీర్లదేవి చెరువుకు వెళ్లే కాల్వలో పోలేనిగూడెం పరిధిలో వంతెన ప్రాంతంలో ముసలి కనబడిందని గురువారం రైతులు అధికారులకు సమాచారం అందించారు. చిలుకూరు, మునగాల తాసీల్దార్లు ధృవకుమార్, ఆంజనేయులు కాల్వను పరిశీలించి విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలియజేశారు. కాల్వ పక్కన పొలాల రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో పొలాలకు వెళ్లొద్దని సూచించారు. అటవీ శాఖ అధికారులు శుక్రవారం కాల్వ మొత్తం పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్ఐ మంత్రి ప్రగడ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవ-2024 పోస్టర్ ఆవిష్కరణ

స్వచ్ఛతా హి పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 19 : పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవ-2024 పోస్టర్‌ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్పీలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఎన్వీరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపాలిటీలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా మహేందర్

తుంగతుర్తి, సెప్టెంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ ఆ సంఘం నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని మున్నూరుకాపు సంఘం అపెక్స్ కమిటీ సమావేశంలో ఆ సంఘం చైర్మన్ పుట్టం పురుషోత్తం, మాజీ మంత్రి జోగు రామన్న, టీఎస్‌పీఎస్‌సీ మాజీ సభ్యులు విఠల్, మిసాల చంద్రయ్య చేతుల మీదుగా గురువారం ఆయన నియమాకపత్రం అందుకున్నారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

చివ్వెంల : మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ కృష్ణయ్య

- అన్ని మండలాల్లో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 19 : ముసాయిదా ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులున్నా ఈనెల 21లోపు అభ్యంతరాలు తెలుపాలని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 17 గ్రామ పంచాయతీలుండగా నూతనంగా ఏర్పడిన జానల్‌దిన్న, లాల్ లక్ష్మీపురంతో కలిపి ఇప్పుడు 19 జీపీలు, 168 వార్డులు, 21,805 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 10588, మహిళలు 11,217 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సలహాలు, సూచనలను ఈనెల 26లోగా పరిష్కరించి ఈనెల 28న ఓటరు తుది జబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీఓ హరిసింగ్, నాయకులు బీఆర్ఎస్ నాయకుడు అరిబండి సురేశ్ బాబు, సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేశ్, నీలా రామ్మూర్తి, డి. ధనంజయనాయుడు, రాపోలు నవీన్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పత్తిపాటి విజయ్‌కుమార్, సిరికొండ శ్రీను, జిలకర రామస్వామి, కర్రీ సతీశ్ రెడ్డి, తక్కెల నాగార్జున, కార్యదర్శులు పాల్గొన్నారు.

మఠంపల్లి/హుజూర్‌నగర్‌రూరల్/మోతె/నడిగూడెం/చిలుకూరు/కోదాడ రూరల్/అనంతగిరి/చివ్వెంల/తిరుమలగిరి/నూతనకల్, సెప్టెంబర్ 19 : మఠంపల్లి మండలంలో ఎంపీడీ బాణాల శ్రీనివాస్, హుజూర్‌నగర్‌లో ఎంపీడీఓ గిరిబాబు సమావేశం నిర్వహించగా ఎంపీఓ జగదీశ్, నాయకులు దుగ్గి బ్రహ్మం, అబ్దుల్ నబి, హుస్సేన్ పాల్గొన్నారు. మోతెలో ఎంపీడీఓ ఆంజనేయులు నిర్వహించిన సమావేశంలో నాయకులు కీసర సంతోశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిలపల్లి పుల్లారావు, కాకి మోహన్‌రెడ్డి, ఈదయ్య, రాములు పాల్గొన్నారు. నడిగూడెంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ఇమామ్ సమావేశం నిర్వహించారు. చిలుకూరులో ఎంపీడీఓ గిరిబాబు, కోదాడలో ఎంపీడీఓ రాంచదర్‌రావు సమావేశం నిర్వహించారు. ఎంపీఓ పాండురంగన్న, వరప్రసాద్‌రెడ్డి, రేవూరి వెంకటాచారి, తొండపు స